క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 11న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. వాసవి కాలనీ, గాయత్రి దేవాలయం, దుర్గాదేవి కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, ఈద్గా, కుమార్‌పల్లి, లష్కర్ బజార్ మెయిన్ రోడ్డు, పబ్లిక్ గార్డెన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, నయీంనగర్, లష్కర్‌సింగారం, కొత్తూరు, దబ్బాల ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, నక్కలగుట్ట వాటర్ ట్యాంక్ వెనుక వైపు, సర్క్యూట్ హౌస్‌రోడ్డు, కేఎల్ఎన్ రెడ్డి కాలనీ, అదాలత్ వెనుక వైపు, ప్రశాంత్‌నగర్, టీచర్స్ కాలనీ, చైతన్యపురి కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, పెద్దమ్మగడ్డ హనుమాన్ జంక్షన్ ప్రాంతాల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, ఎస్ఎస్ఆర్ అపార్ట్‌మెంట్, దత్తక్షేత్రం, కేఎస్ఆర్ గార్డెన్, సునీల్ మిల్, లోటస్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే, వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. ఉర్సు దర్గా, చేతల్లగడ్డ, ఉర్సు చమన్, కామునిపెంట కుంట్ల, జన్మభూమి జంక్షన్ ప్రాంతాల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, బొల్లికుంట, ముస్కులపల్లి ప్రాంతాల్లో ఉదయం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపాధి కూలీలు కేవైసీ చేసుకోవాలి



హసన్‌పర్తి: ఈనెల 30వ తేదీ లోపు ఉపాధి కూలీలు తమ ఆధార్‌కార్డు, జాబ్‌కార్డుతో కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని ఏపీఓ విజయలక్ష్మి సూచించారు. కేవైసీ చేయించుకోకుంటే అక్టోబర్1 నుంచి పనులు కల్పించబోమని తెలిపారు. హసన్‌పర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల కేవైసీ ప్రక్రియను బుధవారం ప్రారంభించారు. కేంద్రప్రభుత్వ నూతన విధానంలో భాగంగా హనుమకొండ జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు వివరించారు.

డిజిటల్ ప్లాట్‌ఫాంలలో జాగ్రత్త

విద్యారణ్యపురి: డిజిటల్ ప్లాట్‌ఫాంలను చాలా జాగ్రత్తగా వినియోగించుకోవాలని హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి అన్నారు. కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ లిటరసీ ఎసెన్షియల్ ఫర్ ఎఫెక్టివ్ నావిగేషన్ అనే అంశంపై బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు స్మార్ట్‌ఫోన్ వినియోగించుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాకతీయ ప్రభుత్వ కళాశాల కంప్యూటర్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రావణ్‌కుమారి మాట్లాడుతూ సమాచార సేకరణ, డిజిటల్ సౌకర్యాల వినియోగమే డిజిటల్ లిటరసీ అని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, అధ్యాపకులు సుజాత, సువర్ణ, రమేష్ కుమార్, పి.రాంరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి చేయూత



హసన్‌పర్తి: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ చిన్నారికి దాతలు ఆర్థిక చేయూతనిచ్చారు. హసన్‌పర్తి మండలం జయగిరికి చెందిన నద్దునూరి మమత – రాజేష్ కుమారుడు ఎనిమిదేళ్ల రిత్విక్.. డెంగీ జ్వరంతో బాధపడుతూ ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. వైద్యచికిత్స నిమిత్తం రూ.60 వేలు అవసరం కాగా, నగరానికి చెందిన కానిస్టేబుల్ పెంతల అశోక్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్.. వాట్సప్ ద్వారా పరిచయస్తులు, బంధువులు, స్నేహితుల ద్వారా రూ.28,416 సేకరించారు. ఆ మొత్తాన్ని ఆస్పత్రి నిర్వాహకుడు వేణుచారి సమక్షంలో చిన్నారి తల్లిదండ్రులకు అందించారు. కార్యక్రమంలో సోమ అమర్, సుదర్శ నాచారి తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి కింది నీటిని తొలగించాలి




ఖిలా వరంగల్: రైల్వే చిన్న అండర్ బ్రిడ్జి కింద నిలిచిన మురుగునీటిని తొలగించాలని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, ఏఐసీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ ఎస్ఆర్ఆర్‌తోట చిన్న బ్రిడ్జి వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. అధికారులు స్పందించి మురుగునీరు నిల్వకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మల్లికార్జున్, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, కొంతం ప్రభాకర్, బోడ వీర్య, బొమ్మల రమేష్, నరసయ్య, రమేష్, జాంగిర్ పాల్గొన్నారు.

ధరలు తగ్గాయ్..



రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ

- బహిరంగ మార్కెట్లో దిగివస్తున్న ధరలు
- నాణ్యతపై వ్యాపారుల దృష్టి



ఖిలా వరంగల్: రేషన్ దుకాణాల ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సన్నబియ్యం అందించడంతో బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు దిగొస్తున్నాయి. దాంతో కొనుగోలుదారులకు భారీ ఊరట లభిస్తోంది. జూన్ నెలలో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల కోటా సన్నబియ్యం పంపిణీ చేయడంతో అందరి ఇళ్లల్లో బియ్యం నిల్వలు పెరిగాయి. దీంతోపాటు సెప్టెంబర్ నెల కోటా సన్నబియ్యం సైతం లబ్ధిదారులు అందరూ తీసుకోవడంతో ఒక్కసారిగా బహిరంగ మార్కెట్‌లో బియ్యం అమ్మకాలు పడిపోతున్నాయి. కొనేందుకు వినియోగదారులు రాకపోవడంతో వ్యాపారులు తలలు పట్టుకుంటున్నారు. నెల రోజుల వ్యవధిలోనే క్వింటా ధర రకాన్నిబట్టి దాదాపు రూ.200 నుంచి రూ.300 వరకు తగ్గడం గమనార్హం.

అందుబాటు ధరల్లో..

రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇవ్వడంతో కార్డులు లేని పేదలకు మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు అందుబాటులోకి వచ్చాయి. జిల్లాలో 2,66,429 లబ్ధిదారులకు 50,14,531 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేసేవారు. పెరిగిన కార్డులకు అనుగుణంగా సెప్టెంబర్ నెలలో జిల్లాకు 53,82,518 టన్నుల బియ్యం రాగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. దీంతో ప్రతిఇంటికీ సన్న బియ్యం చేరుతోంది. జిల్లాలో ఇంకా రేషన్ కార్డులు లేని కుటుంబాలు 1.50లక్షల వరకు ఉన్నట్లు అంచనా.. వారు మాత్రం మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో వ్యాపారుల వద్ద డిమాండ్‌కు మించి సన్నబియ్యం నిల్వలు ఉండడంతో ధరలు తగ్గించి విక్రయించక తప్పని పరిస్థితి నెలకొంది.

నాణ్యతపై వ్యాపారుల దృష్టి

మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు తగ్గడంతో వ్యాపారులు నాణ్యతపై దృష్టి పెట్టారు. ప్రభుత్వం పంపిణీ చేసిన చౌక బియ్యంలో 20 శాతం వరకు నూకలు, వ్యర్థాలు ఉంటున్నాయి. దీంతో వ్యాపారులు పూర్తిగా నూక, పొట్టు, దుమ్ము లేని బియ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజలను ఆకర్షించేలా బియ్యం నిల్వలు ఉంచుతున్నారు. షాపుల్లో నాణ్యతకు అధిక ప్రాధాన్యతనివ్వడంతోపాటు ధరలు తగ్గించడం వల్ల ఇటీవల కొంత మేరకు వ్యాపారం మెరుగుపడింది.

సంతోషంగా ఉంది



రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడంతో బహిరంగ మార్కెట్లో సన్నబియ్యం ధరలు తగ్గుతున్నాయి. దొడ్డు బియ్యం తినేవాళ్లం. ప్రభుత్వ పుణ్యాన ధరలు అందుబాటులోకి రావడంతో సన్నబియ్యం తింటున్నాం. మా ఆకలి తీరి కుటుంబంతో చాలా సంతోషంగా ఉంటున్నాం.

– సిద్దోజు సరస్వతి, తిలక్‌రోడ్డు, కాశిబుగ్గ

సన్నబియ్యం వినియోగించుకోవాలి



రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. పేదల ఆకలితీర్చేందుకు ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోంది. ప్రతి నెలా 1 నుంచి 15 రోజులపాటు అందించే సన్నబియ్యాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలి.

– కిష్టయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

- కేడీసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్

విద్యారణ్యపురి: విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పరిశ్రమలకు సంబంధించిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ కోరారు. కళాశాలలో ప్లేస్‌మెంట్ సెల్, టీఎస్‌కేసీ సంయుక్త ఆధ్వర్యంలో టాలీ ప్రైమ్ అండ్ కెరీర్ అవకాశాలపై, విద్యార్థి అభివృద్ధి అనే అంశాలపై ఆయన బుధవారం మాట్లాడారు. అనంతరం, కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ కన్వీనర్ అండ్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ మాట్లాడుతూ టాలీప్రైమ్ అనేది కేవలం అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ మాత్రమే కాదని, అకౌంటింగ్, జీఎస్టీ, ఇన్వెంటరీ, పేరోల్, రిపోర్టింగ్ వంటి విభాగాలను కలిగి ఉన్న ఒక సమగ్ర బిజినెస్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ మల్లేశ్వర్ గుప్తా, వైస్ ప్రిన్సిపాల్ రజనీలత, అధ్యాపకులు రాజశేఖర్, శ్రీనాథ్, శివనాగ శ్రీను, జీకే.కుమార్, చిన్న, శ్రీనివాస్, యాకూబ్, శ్రీనివాస్, నవీన్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై జాగ్రత్తగా ఉండాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

విద్యారణ్యపురి: హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, ఆ వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ మేనేజర్ ఈశ్వర్ సూచించారు. హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రుద్రమదేవి మహిళా మండలి, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవీపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజ్‌కుమార్, స్టూడెంట్స్ కౌన్సిలర్ రాజేశ్వర్‌కుమార్, అధ్యాపకులు రేవతి, విజయచందర్, జ్యోతి, సువర్ణ, జీఎస్ఎం భారతి, ఆర్.మయూరి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

17న రైతాంగ సాయుధ పోరాట వారోత్సవం

న్యూశాయంపేట: సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నుంచి ఈనెల 17వరకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను కార్యకర్తలు జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ఒక ప్రకటనలో కోరారు. 11న కాజీపేట మండలంలోని రాంపూర్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు హనుమంతరావు విగ్రహం వద్ద ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.శ్రీనివాస్‌రావు పాల్గొంటారని పేర్కొన్నారు. 12న ధర్మసాగర్, 13న హసన్‌పర్తి, కమలాపూర్, దామెర, 14న భీమదేవరపల్లి, శాయంపేట, ఆత్మకూరు, 15న ఎల్కతుర్తి, వేలేరు, ఐనవోలు, 16న పరకాల, హనుమకొండలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం

ఖిలా వరంగల్: వచ్చే నెల 2న రంగశాయిపేట మహంకాళి గుడి ఆవరణలో విజయదశమి, రావణ వధ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని దసరా ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుండు పూర్ణచందర్, దామెరకొండ కరుణాకర్ తెలిపారు. ఈ మేరకు వరంగల్ రంగశాయిపేటలో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు పరికిపండ్ల రాజేశ్వర్ రావు, డాక్టర్ కోట శ్రీధర్‌కుమార్, వలుపదాసు రాజశేఖర్, కొక్కొండ భాస్కర్, రమేష్, రేణికుంట్ల ప్రవీణ్‌కుమార్, మనోహర్, వీరేశం పాల్గొన్నారు.

రసాయన ఎరువులు తగ్గించాలి

మామునూరు: పంటలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించాలని ఎస్ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డీన్ డాక్టర్ భూపాల్‌రాజ్ సూచించారు. ఈమేరకు బుధవారం ఖిలా వరంగల్ మండలం తిమ్మాపురంలో ఎస్ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ రాప్ కోఆర్డినేటర్ శ్రీకర్‌రెడ్డి, విలేజీ కోఆర్డినేటర్ బానోత్ మధు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడితే పంటల్లో అధిక దిగుబడి వస్తుందని పేర్కొన్నారు.

14న అపార్ట్‌మెంట్ ఓనర్స్ సమావేశం

నయీంనగర్: వరంగల్ డిస్ట్రిక్ట్ అపార్ట్‌మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడానికి ఈనెల 14న టీచర్స్‌కాలనీలోని మధువాణి అపార్ట్‌మెంట్‌లో ఉదయం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కమిటీ పూర్వ అధ్యక్షుడు అర్జుల కిషన్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కమిటీ కాల పరిమితి 2024, జూన్ వరకే ముగిసిందని, ఈ క్రమంలో నూతన కమిటీ ఏర్పాటుకు జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మర్రిరెడ్డి, రవీందర్, హరి, హనుమంత్ రెడ్డి, కృపాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కరీంనగర్ ఈడీకి సన్మానం

హన్మకొండ: ఆర్టీసీ కరీంనగర్ ఈడీ సోలామన్‌ను ఆర్టీసీ హైర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కరీంనగర్‌లోని కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు లక్కం ప్రభాకర్, వరంగల్ రీజియన్ అధ్యక్షుడు రాంరెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

కాజీపేట రూరల్: కాజీపేట దర్గాలో ప్రగతి రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దీనబంధు సేవా సమితి కార్యక్రమంలో ప్రొఫెసర్ రామారావు, ప్రొఫెసర్ కేశవరావు సహకారంతో 55 మందికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. రాందాస్, గట్టయ్య, జలీల్‌ఖాన్, కిషన్ పాల్గొన్నారు.

తెలంగాణ భాషా దినోత్సవం

వరంగల్ చౌరస్తా / న్యూశాయంపేట: కాళోజీ నారాయణ జయంతి సందర్భంగా వరంగల్ లర్నర్స్ ల్యాండ్ స్కూల్ విద్యార్థులు బుధవారం నృత్య, నాటక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ అధినేత తాళ్ల మల్లేశం, ప్రిన్సిపాల్ ఝాన్సీ, వంశీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ ఉత్పత్తులు వినియోగించుకోవాలి

విద్యారణ్యపురి: స్వదేశీ ఉత్పత్తులను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ ఆర్థికరంగ నిపుణుడు ఎన్‌డీటీ అండ్ సీఈఏ రిటైర్డ్ డైరెక్టర్ సీహెచ్ వి.సాయిప్రసాద్ అన్నారు. స్వదేశీ జాగరణ మంచ్ వరంగల్ విభాగ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని సామ జగన్మోహన్ స్మారకభవన్‌లో మంగళవారం రాత్రి గురిజాల రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర సంపర్క్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వదేశీ జాగరణ మంచ్ వరంగల్ విభాగ్ రాష్ట్ర, జిల్లా బాధ్యులు కంది శ్రీనివాస్‌రెడ్డి, సావిత్రి, లక్ష్మణాచారి, ఉదయ్‌రాజ్, కోమల్ల ఇంద్రసేనారెడ్డి, ప్రకాశ్, రఘుపతిరెడ్డి, రామకృష్ణ, అడ్వకేట్ శరత్ చంద్ర పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడం అభినందనీయం

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని

న్యూశాయంపేట: లాభాపేక్ష లేకుండా కుల, మతాలకు అతీతంగా నిరుపేదలకు ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సేవ చేయడం అభినందనీయమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రశంసించారు. హనుమకొండ బొక్కలగడ్డ లష్కర్ బజార్‌లోని సొసైటీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. సంస్థ అధ్యక్షుడు మహ్మద్ సిరాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయిని మాట్లాడుతూ సంస్థకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సెట్విన్ ఆధ్వర్యంలో కుట్టుశిక్షణలో శిక్షణ పొందిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అలాగే, నిరుపేద విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ అందజేశారు. అంతకుముందు ఖురాన్ పఠనంతో కార్యక్రమం ప్రారంభం కాగా, నాసిర్ వాహిది వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, డీఎండబ్ల్యూఓ గౌస్ హైదర్, మాజీ కార్పొరేటర్ అబుబక్కర్, మీర్జా అజీజ్‌బేగ్, డాక్టర్ అనీస్ సిద్దిఖీ, కలీమ్, బాబా భాయ్, నయీమ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అధ్యాపకులు, తదితరులు

రామన్నపేట: సమస్యలకు ఆత్మహత్య ఎప్పుడూ పరిష్కారం కాదని, బలవన్మరణంతో తనపై ఆధారపడిన కుటుంబ సభ్యులు రోడ్డున పడతారని సైకాలజిస్ట్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా నగరంలోని ఏవీవీ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కొడిమాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భుజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి యువత చాలా సున్నిత మనసత్వంతో చిన్నచిన్న సమస్యలను ఎదుర్కోలేక ఆత్మహత్యలకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్యం నెరవేరనప్పుడు ప్రత్యామ్నాయ అవకాశాలపై దృష్టి సారించాలని, నిరాశ చెందొద్దని తెలిపారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ అనిత, అధ్యాపకులురాలు దేశబోయిన స్వప్న, డాక్టర్ శ్రీధర్, శ్రీనివాస్, వలంటీర్లు చెయాంక్, సిద్ధు, చిరంజీవి, రాజ్‌కుమార్, సాత్విక్, నీరజ్, దేవిశ్రీ ప్రసాద్, సాయి హర్షిత్, గణేష్, మన్విత, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

బతికి సాధించుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ ప్రహసిత్

హసన్‌పర్తి: సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని, బతికి సాధించుకోవాలని మానసిక వైద్యుడు ప్రహసిత్ సూచించారు. ప్రపంచ ఆరోగ్య నివారణ దినోత్సవాన్ని భీమారంలోని అరుణోదయ కళాశాల, కేజీబీవీ విద్యాలయాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, బలవన్మరణాలకు పాల్పడే వారిలో యువత సంఖ్య ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుపై దృష్టి సారిస్తే ఎలాంటి ఆలోచనలు రావన్నారు. మానసిక సమస్యలు, ఆర్థిక పరమైన సమస్యలు, చిరాకు, మత్తుకు బానిసలైనప్పుడు 14416 టెలీ మానస్‌కు కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ మానస, కేజీబీవీ విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, అరుణదయ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, సోషల్ వర్కర్ నరేష్, ఏఎన్ఎం స్వరూపరాణి, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘డాల్ఫిన్’లో అరుదైన శస్త్రచికిత్స



చిన్నారితో తల్లిదండ్రులు, వైద్యులు

హన్మకొండ చౌరస్తా: అరుదైన ‘బిలియరీ అట్రీసియా’ అనే ప్రాణాంతక లివర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి హనుమకొండలోని డాల్ఫిన్ ఆస్పత్రిలో బుధవారం ఆపరేషన్ చేసి శిశువు ప్రాణాలను కాపాడారు. జిల్లాలోని సంగెం మండలం ముమ్మిడివరం గ్రామానికి చెందిన స్వాతి, రాజు దంపతుల 72 రోజుల శిశువు అనారోగ్యంతో బాధపడుతుండగా, డాల్ఫిన్ ఆస్పత్రి వైద్యులు పరీక్షించి అరుదైన వ్యాధిగా గుర్తించారు. ఈ క్రమంలో వైద్యులు ప్రవీణ్‌కుమార్, సురేష్, సిద్ధార్థ బృందం చిన్నారికి విజయవంతంగా ఆపరేషన్ చేశారు.

శ్వేతార్కుడికి సప్తవర్ణ అభిషేకం

కాజీపేట: సంకటహర చతుర్థిని పురస్కరించుకుని 62వ డివిజన్ విష్ణుపురి కాలనీలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో బుధవారం సప్తవర్ణ అభిషేక పూజలు నిర్వహించారు.

28న పద్మశాలి ప్రతిభా పురస్కారాలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పోపా ప్రతినిధులు

ఖిలా వరంగల్: ఈ నెల 28న హనుమకొండలో పద్మశాలి ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, పురస్కార కన్వీనర్ గోషికొండ సుధాకర్ తెలిపారు. ఈ మేరకు వరంగల్ శివనగర్‌లోని పోపా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. పదో తరగతి, ఇంటర్, నీట్, ఎంసెట్, జేఈఈ, ఐఐటీ తదితర పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థులు తమ ర్యాంక్ కార్డు, బయోడేటాను 93901 22559 నంబర్‌కు వాట్సప్ చేయాలని సూచించారు. పోపా ప్రతినిధులు డాక్టర్ కూరపాటి రమేష్, గుండు కామేశ్వర్, కోడం ప్రతాప్, పెద్దన్న, రమేష్, సుధాకర్, మాటేటి అశోక్, సంతోష్, రాజగోవింద్, బైరి శ్యామ్, సుభాష్, తుమ్మ రమేష్, మేరుగు సుభాష్, గుండేటి సతీష్, చెన్నూరి రమేష్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని నగర వ్యాప్తంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రాంతంలో దొరల అరాచకాలను ఎదిరించిన ఐలమ్మ ధైర్య సాహసాలను పలువురు కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



కేయూ ఆడిటోరియం ప్రాంగణంలో..



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్



వరంగల్ పోచమ్మమైదాన్‌లో..



కాజీపేట సిద్ధార్థనగర్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



హనుమకొండలోని రాయపుర చమన్‌లో..



బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో..



మడికొండ చౌరస్తాలో.. రజక సంఘం సభ్యులు



హనుమకొండలోని సీపీఎం కార్యాలయంలో..



ఖిలా వరంగల్: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..



ప్రభుత్వ పింగిళి కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు

రౌతు రమేష్‌కు దళిత వీర్ అవార్డు



హన్మకొండ: దళిత వీర్ అవార్డును దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్ అందుకున్నారు. దళిత బహుజన ఫ్రంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చుండూర్ దళితపల్లె వీరుడు కొమ్మర్ల అనిల్ కుమార్ 34వ వర్ధంతి సందర్భంగా పల్లెవీరుల మహోత్సవాన్ని గుంటూరులో బుధవారం నిర్వహించారు. డాక్టర్ అంబేద్కర్ భావజాలంతో సమాన గౌరవం, సాధికారత కోసం పనిచేస్తున్న సామాజిక ఉద్యమ నాయకుడు రమేష్ కుమార్‌కు అవార్డును తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ మంత్రి డొక్కా మాణిక్య ప్రసాద్ అందజేశారు.